సారాంశము

# ఆహార భద్రత, పేదరిక నిర్మూలనల దృష్ట్యా చిన్నతరహా మత్స్యపరిశ్రమల సుస్థిరాభివృద్ధి సాధనకు స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలు.



ఇంటర్నేషనల్ కలెక్టివ్ ఇన్ సపోర్టు ఆఫ్ ఫిష్ వర్కర్సు (డబ్లియు.డబ్లియు.డబ్లిప్రకాశకులు: యు.ఐసియస్ఎఫ్.నెట్)

ఇంటర్నేషనల్ కలెక్టివ్ ఇన్ సపోర్టు ఆఫ్ ఫిష్ వర్కర్సు (ఐసియస్ఎఫ్)
27 కాలేజి రోడ్, చెన్నై-600 006, ఇండియా
ఫోన్: (91) 44-28275303
ఫ్యాక్స్:(91) 44-28254457
ఇమెయిల్: ఐసియస్ఎఫ్ఏఐసియస్ఎఫ్.నెట్
వెబ్ : డబ్లియు.డబ్లియు.డబ్లియు.ఐసియస్ఎఫ్.నెట్

ఐసియస్ఎఫ్, ప్రపంచవ్యాప్త మత్స్యకార్మికులకు సంబంధించిన వివాదాంశములపై వారికొరకు పనిచేయు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవాసంస్థ. అంతర్జాతీయ కార్మిక సంస్థ యొక్క అంతర్జాతీయ స్వచ్ఛంద సేవాసంస్థల ప్రత్యేక జాబితాలో నమోదై, ఐక్యరాజ్య సమితికి చెందిన ఆర్థిక, సాంఘిక మండలిలో గుర్తింపు గల సంస్థ. ప్రపంచ ఆహార సంస్థ (యఫ్.ఏ.ఓ.)తో మధ్యవర్తిత్వం జరుపుటకు గుర్తింపుగల సంస్థ. కార్యక్రమములు నియంత్రించుటలో, పరిశోధించుటలో, సమాచార మార్పిడిలో, శిక్షణలో, ఉద్యమములలో, చర్యలలో, సామాజిక విషయంలో, గ్లోబల్ నెట్వర్క్‌కు సమాజ నిర్దేశకులుగా, సంధానకర్తలుగా, నైపుణ్యవంతులుగా, పరిశోధకులుగా, శాస్త్రజ్ఞులుగా, ఐసియస్ఎఫ్ కార్యక్రమాలు పరివేష్టించుకొని ఉంటాయి.

బే ఆఫ్ బెంగాల్ లార్జి మెరైన్ ఎకో సిస్టమ్ (బిఓబిఎల్ఎమ్ఇ) ప్రాజెక్టు ఫుకెట్, తాయ్‌లేండ్ వారి సహాయంతో. బంగ్లాదేష్, ఇండియా, ఇండోనేషియా, మేలేషియా, మాల్దీవులు, మియన్మార్, శ్రీలంక, తాయ్‌లేండ్ దేశాలు బంగాళాఖాత సముద్ర పర్యావరణము, అందలి మత్స్య పరిశ్రమ ప్రాంతీయ నిర్వహణను మెరుగుపరచుకొనుటలో బే ఆఫ్ బెంగాల్ లార్జి మెరైన్ ఎకో సిస్టమ్ (బిఓబిఎల్ఎమ్ఇ) ప్రాజెక్టు వారికి సహకరించుచున్నారు.

2015
ముద్రణ:
ఎల్.ఎస్.గ్రాఫిక్ ప్రింట్స్
13, స్వామి నాయకన్ స్ట్రీట్
చింతాద్రిపేట
చెన్నై-600 002

ఇలస్ట్రేషన్స్ & డిజైన్ బై అర్జున్ శంకర్

ఐఎస్‌బిఎన్978 93 80802 47 3

## సారాంశము

# ఆహార భద్రత, పేదరిక నిర్మూలనల దృష్ట్యా చిన్నతరహా మత్స్యపరిశ్రమల సుస్థిరాభివృద్ధి సాధనకు స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలు.

ఆహార భద్రత, పేదరిక నిర్మూలనల దృష్ట్యా చిన్నతరహా మత్స్యపరిశ్రమల సుస్థిరాభివృద్ధి సాధను స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలు (యస్సెస్సెఫ్ మార్గదర్శక సూత్రాలు), ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (యఫ్.ఏ.ఓ.) యొక్క సభ్యదేశాల అంగీకారం పొందినవి. ఈ సూత్రాలు ఒక అంతర్జాతీయ సాధనంగా జూన్ 2014లో తీర్మానింపబడ్డాయి. యస్సెస్సెఫ్ మార్గదర్శక సూత్రాలు ప్రపంచవ్యాప్త చిన్నతరహా మత్స్యకార్ల ధీర్ఘ పోరాటముల వలన కల్పింపబడ్డ సూత్రాలు. చిన్నతరహా మత్స్యకార్ల స్థాయి, వారి పాత్రలో ఎక్కువ గుర్తింపు పొందుటకు మొరపెట్టుకొన్నారు. మత్స్య ఆర్థిక పరిపుష్టికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్నతరహా మత్స్యకారులు వెన్నెముకగా ఉన్నప్పటికి, మత్స్యపరిశ్రమ ఆధునీకరించుటలో వారిని నిర్లక్ష్యపరచి, దూరముగా ఉంచబడ్డారు. నిర్లక్ష్యపరచబడినప్పటికి, ఈ రంగం ఎక్కువ దేశాలలో సజావుగానే ఉన్నది.

చేపల పట్టుబడులు ఎక్కువ భాగం ఈ రంగం నుండి వచ్చుచున్నప్పటికి, చిన్నతరహా మత్స్యకారులు, అనేక దేశాలలో దశాబ్దాల ప్రభుత్వ నిర్లక్ష్యతకు గురికావడం వలన బీదరికంలో, సమాజానికి దూరంగా, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి సహకరించు మానవహక్కులు కోల్పోయి ఉన్నారు.

యస్సెస్సెఫ్ మార్గదర్శకసూత్రాలు వలన, యఫ్.ఏ.ఓ. సభ్యదేశాలు వాస్తవికతను గుర్తించుటచే, చిన్నతరహా మత్స్య పరిశ్రమకి, అభివృద్ధి, నిర్వహణలలో తిరిగి గతంలో వలె కీలక స్థానము తెచ్చు ప్రయత్నము సాగుచున్నది.

పూర్తి భాగస్వామ్య పద్ధతిలో ఈ మార్గదర్శకాలు తయారీలో, ప్రముఖ పాత్ర వహించిన ఇంటర్నేషనల ఇన్ సపోర్టు ఆఫ్ వర్కర్స్ (ఐ.సి.ఎస్.ఎఫ్.) ఒక ప్రముఖ పౌరసమాజ సంస్థ (సి.ఎస్.ఓ.) వాస్తవానికి, ఈ మార్గదర్శకసూత్రాలను, ఎఫ్.ఎ.ఓ. అధికారికముగా ప్రపంచవ్యాప్తంగా, చిన్నతరహా మత్స్యకార్ల హక్కుల కొరకు పోరాడిన ఐ.సి.యస్.ఎఫ్. కార్యనిర్వాహక కార్యదర్శిని, శ్రీమతి చంద్రికాశర్మ జ్ఞాపకార్థము అంకితం చేసినది. ఆమె మార్చి 2014వ సం॥లో కనబడకుండా మాయమైన మలేషియన్ విమానం యం.హెచ్.370 తోపాటూ కనబడుటలేదు. ఆమె ఈ మార్గదర్శకసూత్రాలను అంగీకరింపజేయుటలో సహాయము కూడగట్టుటుకు, మంగోలియాలో జరగనున్న ఎఫ్.ఏ.ఓ. సమావేశములో పాల్గొనుటకు ప్రయాణములో వున్నారు.

ఈ మార్గదర్శకసూత్రాలు 100 ఆర్టికల్సుగా 13 సెక్షన్లలో సర్దబడ్డాయి. మార్గదర్శకసూత్రాలు ఈ పత్రములో టూకీగా (సంక్షిప్తంగా) తెలుపబడ్డాయి. ఐ.సి.యస్.ఎఫ్. స్థాపక సభ్యులు, ప్రపంచవ్యాఽగ్తరా ముఖ్యంగా ఇండియాలోని కేరళలో, చిన్నతరహా మత్స్యకార్లతో గత నాలుగు దశాబ్దాలుగా పనిచేస్తున్న జాన్ కురియన్ గారిచే ఐ.సి.యస్.యఫ్. కొరకు రూపొందింపబడ్డాయి.

# ముందుమాట

ఎఫ్.ఏ.ఓ. రూపొందించిన ప్రవర్తనా నియమావళి 1985కి అనుబంధంగా ఈ యస్.యస్.ఎఫ్. మార్గదర్శక సూత్రాలు విశదపర్చబడ్డాయి. అవి చిన్నతరహా మత్స్యపరిశ్రమకు పరిష్కారములు చూపగలవు. మహిళలు, పురుషులు చేపట్టే విలువలతో కూడిన వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహణలో కీలక పాత్ర నిర్వహించగలవు. మొత్తం ప్రపంచవ్యాప్త మత్స్యపరిశ్రమలో మరియు మత్స్యకార్మికులలో 90 శాతానికి పైగా జనభా ఈ చిన్నతరహా మత్స్యపరిశ్రమలో ఉండి, ప్రపంచ మత్స్య ఉత్పత్తులలో సగం పైగా ఉత్పత్తి వీరి ద్వారా సాధ్యపడుతోంది. చిన్నతరహా మత్స్యపరిశ్రమలో, మత్స్యకారులు ఒక వైవిధ్యభరితమైన మరియు బహుముఖమైన ఒక ఉపరంగానికి ప్రాతినిధ్యం వహిస్తూ, స్థానిక పరిస్థితుల పై ఆధారపడి జీవించే ప్రత్యేక లక్షణములు కలిగి ఉంటారు. ఇవి సాధారణ కుటుంబ యత్నములు. ఈ చిన్నతరహా మత్స్యపరిశ్రమలో స్థానిక ప్రజలతో గట్టి సంబంధములు పెనవేసుకొని ఉంటాయి. వారు సభ్య సమాజానికి దూరంగా ఉ న్నారు. చిన్నతరహా మత్స్యకారులలో పేదరికం బహుముఖ ప్రవృత్తి కలిగి ఉంటుంది. చిన్నతరహా మత్స్యపరిశ్రమ తోడ్పాటుకు రక్షణ, పెంపుదల కల్పించుటకు, పరిశ్రమ అనేక సవాళ్లను, సమస్యలను ఎదుర్కొనవలసి ఉంది. ఈ మార్గదర్శక సూత్రాలు విశిష్టమైన భాగస్వామ్య, సంప్రదింపుల పద్దతిలో తయారయ్యాయి. ఈ సూత్రములు అంర్జాతీయ మానవహక్కుల స్థాయికి అనువుగా, అనుసరించుటకు వీలుగా ఉన్నాయి.




# 1. ఉద్దేశ్యాలు

యస్సెస్సెఫ్ మార్గదర్శకసూత్రాల ముఖ్యోద్దేశము, చిన్నతరహా మత్స్యపరిశ్రమ దీనిని ఆచరించుట ద్వారా:

- ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రత పెంపొందించుట.
- భూమిపై ఆర్థికంగా, సామాజికంగా సుస్థిర భవిష్యత్తు అందించడానికి చిన్నతరహా మత్స్యపరిశ్రమల పాత్రను మరింత పెంపొందించుట.
- మత్స్య కార్మికుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చుటకు తోడ్పడడం.
- మత్స్య వనరులు సుస్థిర వినియోగాన్ని సాధించడం.


ఈ క్రమంలో మార్గదర్శక సూత్రాలు, చిన్నతరహా మత్స్యపరిశ్రమల యొక్క పాత్ర, తోడ్పాటు, సామర్థ్యాల గూర్చి బహిరంగ అవగాహనలు పెంచవలసి వుంది.

ఈ లక్ష్యాలన్నింటినీ మానవహక్కుల ప్రాతిపదికన రూపొందించబడిన, ఒక సరియైన విధానం ద్వారా సాధించాలి. ఇందుకు చిన్నతరహా మత్స్యపరిశ్రమకు చెందిన సముదాయాలన్నింటినీ, అందులోని స్త్రీ పురుషులిరువురిని చైతన్యపరచి వారికి సంబంధించిన అన్ని విధాన నిర్ణయాలలోను వారు ఖచ్చితంగా పాల్గొనేటట్టు చేయడం, మత్స్య వనరుల సుస్థిర వినియోగమునకు సంబంధించి తమ బాధ్యతలను తెలుసుకొనేటట్లు చేయడం, అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలపైన, ప్రత్యేకించి బలహీన, అణచివేతకు గురికాబడిన వర్గాల ప్రయోజనాలపైనా దృష్టి పెట్టడం ఎంతైనా అవసరం.



## 2. మార్గదర్శక సూత్రాల స్వభావం, పరిధి

ఈ మార్గదర్శక సూత్రాలు స్వచ్ఛందమైనవి, విశ్వవ్యాప్తమైనవి, అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఈ మార్గదర్శక సూత్రాలు ఇటు సముద్ర జలవనరులు, అటు మంచినీటి జలవనరులమత్స్య పరిశ్రమకు వర్తిస్తాయి. ఇవి మత్స్యపరిశ్రమకు సంబంధించిన లబ్ధిదారులు, రాష్ట్రాలు, అంతరప్రభుత్వ సంస్థలు, పౌరసామాజిక సంస్థలు, సేవా సంస్థలు, విద్యా సంస్థలు, ఇతరులతో సంబంధంలేని స్వంత సంస్థలు, యావన్మందికి సంబంధించినవి. చిన్నతరహా మత్స్యపరిశ్రమకు వైవిధ్యతను స్వీకరిస్తూ (ఒప్పుకొంటూ), దీనికి ప్రామాణిక నిర్వచనాన్ని నిర్ణయించలేమని ఒప్పుకోవాలి. ఏ ఏ పరిశ్రమలు చిన్నతరహా మత్స్యపరిశ్రమలో, ఈ మార్గదర్శక సూత్రాల పరిధికి చేరతాయో ప్రభుత్వం, భాగస్వామ్య విధానం ద్వారా, పారదర్శకతతో నిర్వచించాలి. ఈ సూత్రాలు వారికి సంబంధించినవి గనుక, ఎక్కువ విపత్తులు పొందువారిని కూడా గుర్తించాలి. యస్సెస్సెఫ్ మార్గదర్శకాలు (గైడ్ లైన్స్) ను ఆయా జాతీయ సంస్థలలోని చట్టపరమైన వ్యవస్థలు, వాటి యంత్రాంగాలకు అనుగుణంగా వర్తింపచేసుకోవాలి.



# 3. మార్గదర్శక నియమాలు(గైడింగ్ ప్రిన్సిపల్స్):

ఈ మార్గదర్శక సూత్రాలు 13 సిద్ధాంతాలపై ఆధారపడి వున్నాయి. ఈ మార్గదర్శకాలు అంతర్జాతీయ మానవహక్కుల ప్రమాణాలు, బాధ్యతాయుత మత్స్యపరిశ్రమ ప్రమాణాలు, కట్టుబాట్లు, సుస్థిర అభివృద్ధి, అలవాట్లు పై ఆధారంగా తయారైనవి. విపత్తులకు లోనగువారు, బడుగు బలహీనవర్గాలవారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి, ప్రతీ ఒక్కరికీ సరిపడినంత ఆహారం పొందే హక్కు, అవసరం ప్రతిపాదించబడింది.

ఈ మూల సూత్రాలు:

01. మానవహక్కులు, వ్యక్తిగత గౌరవం.

02. సంస్కృతులపట్ల గౌరవం.

03. అవివక్షత.

04. స్త్రీ పురుష సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ) న్యాయబద్దత

05. న్యాయబద్ధత, సమానత్వం

06. సంప్రదింపులు, సమాన భాగస్వామ్యం

07. చట్టబద్ధపాలన

08. పారదర్శకత

09. జవాబుదారీ తనం

10. ఆర్థిక, సామాజిక, పర్యావరణ సుస్థిరత

11. సంపూర్ణ సమగ్ర నిర్వహణా పద్దతులు

12. సామాజిక బాధ్యత

13. అందుబాటు, సామాజిక, ఆర్థిక వెసులుబాటు

## 4. ఇతర అంతర్జాతీయ సాధనాల (ఇన్‌స్ట్రుమెంట్స్) తో సంబంధం

ఈ మార్గదర్శక సూత్రాలు జాతీయ, అంతర్జాతీయ చట్టం క్రింద వున్న హక్కులు, బాధ్యతలు సంబంధిత ప్రాంతీయ మరియు అంతర్జాతీయ ప్రమాణాల క్రింద చేసుకున్న స్వచ్ఛంద ఒప్పందాలకు అనుగుణంగా వుండాలని, వాటిని వర్తింపచేసుకోవాలని భావించడమైనది. అమలులోవున్న న్యాయ చట్టాలలో, ఏవైనా అవసరమైన సవరణలు సూచించడానికి, కొత్త లేక అనుబంధ చట్టాలను చేయడానికి, మరికొన్ని నియంత్రణా సూత్రాలకు, ఈ మార్గదర్శక సూత్రాలు స్ఫూర్తి నివ్వడానికి ఉపయోగపడితే ఉపయోగపడవచ్చు. ఈ గైడ్‌లైన్స్‌లోని అంశాలేవీ, అంతర్జాతయ చట్టం క్రింద, ఏదైనా ఒక ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్న హక్కులు లేక బాధ్యతలను పరిమితం చేసినవిగా గాని, బలహీనపరిచేవిగా గాని ఉండజాలవు.



# 5. చిన్నతరహా మత్స్యపరిశ్రమ, వనరుల యాజమాన్య హక్కుల నిర్వహణలలోని ఒడంబడిక ఏలుబడి.

## ఎ. హక్కుల బాధ్యతాయుత పాలన (గవర్నెన్సు ఆఫ్ టెన్యూర్).

చిన్నతరహా మత్స్యపరిశ్రమకు సంబంధించినంత వరకూ మానవ హక్కులు నిజంగా అమలు కావడానికి, సాంఘిక, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి, భాద్యతాయుతపాలన కీలకమైనది. చిన్నతరహా మత్స్యకార్లకు మత్స్యవనరులపైన, వేటాడే ప్రాంతాలలోను, సమీప భూములపైన, అడవులపైన ధర్మబద్ధమైన, సామాజికంగా, సాంస్కృతికంగా సముచితమైన, చట్టబద్ధ యాజమాన్య హక్కులు కలిగివుండాలి. మహిళల హక్కుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అన్ని రకాల న్యాయబద్ధమైన టెన్యూర్ హక్కులను గుర్తించి, వ్రాసిపెట్టుకొని, గౌరవించాలి. అవసరమైతే ప్రభుత్వం చట్టభద్రత కల్పించి, వనరులు, స్థానిక ప్రజల, వేర్వేరు తెగల భూముల విషయంలో, వారి అలవాటైనపద్ధతికి ప్రాధాన్యత ఇవ్వాలి. మహిళల హక్కులను బలోపేతం చేస్తున్న రాజ్యాంగపరమైన లేదా న్యాయపరమైన సంస్కరణలు ఏవైనా, సాంప్రదాయ విధానాలకు భిన్నంగా వున్నట్లయితే, ఆ సాంప్రదాయ హక్కుల వ్యవస్థలో (కస్టమరీ టెన్యూర్ సిస్టమ్‌లో) ఈ మార్పులను పొందుపర్చుటకు, అన్ని పక్షాలు సహకరించాలి. స్థానిక జలవనరులు, కోస్తాతీర పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణ, సంరక్షణ, అభివృద్ధి, ఉమ్మడి నిర్వహణలలో చిన్నతరహా మత్స్యకారులు, ఆదిమప్రజల పాత్రను ప్రభుత్వం తప్పక గుర్తించాలి. ప్రభుత్వం ఎక్కడైనా మత్స్యసంపదతో గల జలవనరులు, భూవనరులు స్వంతంగా కలిగి వున్ననూ లేదా నియంత్రణ కలిగి వున్ననూ, అట్టి వనరుల వినియోగం, టెన్యూర్ రైట్స్ చిన్నతరహా మత్స్యకారులకు ఇచ్చేటప్పుడు వారి సామాజిక, ఆర్థిక పర్యావరణ అంశాలు దృష్టిలో పెట్టుకొని, సరియగు పద్దతిలో నిర్ణయించాలి.

జాతీయ జలాల్లో వేటాడుటకు అనుమతులిచ్చినప్పుడు చిన్నతరహా మత్స్యకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కోడ్ ఆఫ్ కాండక్టు ఫర్ రెస్పాన్సిబుల్ ఫిషరీస్ (ఆర్టికల్ 6-18) లో చేర్చబడింది. దీనిని బలోపేతం చేయుటకు, చిన్నతరహా మత్స్యపరిశ్రమకు ప్రత్యేక మండళ్లను ఏర్పాటు చేయాలి. వనరుల వినియోగానికి, ఇతరులకు ఆమోదం ఇచ్చేముందు, చిన్నతరహా మత్స్యకారుల వాదనకు తగు ప్రాధాన్యత ఇవ్వాలి.

చిన్నతరహా మత్స్యపరిశ్రమ నెలకొని వున్న ప్రాంతాల లోపలే ప్రస్తుతం ఇతర వినియోగదారుల నుండి పోటీ పెరుగుట, తద్వారా గొడవలకు అవకాశం కలుగుతోంది. సాధారణంగా పాటించే ఒక మూసపద్దతిలో లేదా మూకుమ్మడి ధోరణిలో సాగే చిన్నతరహా చేపలవేట సముదాయాలు తమకు గల న్యాయబద్ధమైన టెన్యూర్ రైట్ నుంచి తప్పింపబడకుండా లేక కుదింపబడకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. చిన్నతరహా చేపలవేట సముదాయాలపై, దుష్ప్రభావాన్ని చూపించే

అవకాశమున్న భారీ అభివృద్ధి ప్రాజెక్టులు, అమలు చేయదలచుకున్నప్పుడు, ప్రభుత్వాలు, ఇతర పక్షాలు ముందుగా ఆ ప్రభావాలను అంచనా వేసే అధ్యయనాలను (ఇంపాక్టు స్టడీస్) చేపట్టి, సమర్థవంతమైన, అర్థవంతమైన సంప్రదింపుల ప్రక్రియ చేపట్టాలి.

చిన్నతరహా మత్స్యకారులకు సంబంధించిన టెన్యూర్ రైట్స్‌కు సంబంధించి తలెత్తే వివాదాలను, సరైన సమయంలో, తమకు తగినటువంటి వివాద పరిష్కార సాధనాల ద్వారా, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలతో సహా, ఏది సరైనదని అనుకుంటే, దాని ప్రకారం పరిష్కరించుకోవాలి.

ప్రభుత్వాలు, ప్రధానంగా మత్స్యవనరుల సుస్థిరతను దృష్టిలో పెట్టుకొని, ప్రకృతి విపత్తులు మరియు సాయుధ పోరాటాలు, ఘర్షణల మూలంగా నిర్వాసితులైన, చిన్నతరహా మత్స్యకారులకు సాంప్రదాయబద్ధమైన వారు వేటాడు ప్రదేశాలను, తీరప్రాంతాలను తిరిగి వారికి అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలను చేపట్టాలి.

## బి. వనరుల సుస్థిర నిర్వహణ

మత్స్యకారుల ధీర్ఘకాలిక సంరక్షణ, సుస్థిర వినియోగము, చిన్నతరహా మత్స్యకారుల అవసరాలు, అవకాశాలను సక్రమ గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. బాధ్యతలతోనే హక్కులుంటాయి. టెన్యూర్ రైట్స్, విధుల నిర్వహణ ద్వారానే, సమతూకంలో వుంటాయని గుర్తించి, వనరుల ధీర్ఘకాలిక సంరక్షణ, సుస్థిర వినియోగమునకు మద్దత్తునివ్వాలి.

చిన్నతరహా మత్స్యపరిశ్రమల్లో పర్యావరణ పరిరక్షణ ఉండాలి. వేటకు సంబంధించిన జలజీవులకు హాని కలిగించని వేట పద్ధతులు అనుసరించాలి. వనరుల నిర్వహణ బాధ్యత, చిన్నతరహా మత్స్యకారులు చేపట్టుటకు ప్రభుత్వం సహాయపడాలి. మత్స్యపరిశ్రమ నిర్వహణ, ప్రమాణాల రూపకల్పన, ప్రణాళికీకరణ, వాని సక్రమ అమలుల్లో మత్స్యకారులను కలుపుకోవాలి. మత్స్యకార మహిళలు తదితర బడుగు, బలహీన వర్గాలవారికి న్యాయబద్ధమైన భాగస్వామ్యం కల్పించాలి. జాతీయచట్టాల పరిధిలో, ప్రభుత్వం భాగస్వామ్య నిర్వహణా పద్దతులు అభివృద్ధి చేయాలి.

ప్రభుత్వాలు, చిన్నతరహా మత్స్యపరిశ్రమకు చెందిన, సక్రమ నిర్వహణ, నియంత్రణ, పర్యవేక్షణ (యమ్.సి.ఎస్.) వ్యవస్థలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. జలవనరులకు హాని కలిగించే అవకాశమున్న లేదా ప్రతికూల ప్రభావం చూపించే అన్ని రకాల, అక్రమ మరియు/లేక వినాశకర వేట పద్ధతులను ఎప్పటిప్పుడు గుర్తిస్తూ, ముందుగానే వాటిని నివారించగలిగేలేదా నిర్మూలించగలిగే సమర్ధవంతమైన యంత్రాగాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలి. చిన్నతరహా మత్స్యకారులు యమ్.సి.ఎస్. సిస్టమ్‌లను బలపరున్నూ ప్రభుత్వానికి అవసరమైన నిర్వహణా సమాచారం ఇవ్వాలి.

ప్రభుత్వాలు కో–మేనేజిమెంట్‌కు సంబంధించిన పద్దతులు, చట్టబద్ధ విధానాలలోని పాత్రలు, బాధ్యతల గూర్చి అన్ని పక్షముల వారికి అవగాహన కల్పించాలి. సంబంధిత స్థానిక, జాతీయస్థాయి వృత్తి సంబంధ సంస్థలు / సంఘాలు, మత్స్యసంబంధ విభాగాల కార్యకలాపాలలో చిన్నతరహా మత్స్యపరిశ్రమ పాల్గొనడంతో పాటూ, సంబంధిత విధాన నిర్ణయ ప్రక్రియలలో, మత్స్యపరిశ్రమ విధానాల రూపకల్పన ప్రక్రియలో, చురుకైన పాత్ర నిర్వహించడానికి, అవసరమైన కృషి అంతా ఖచ్చితంగా సాగాలి.

కో–మేనేజిమెంట్ అమలులో అసలు చేపలవేట చేయువారిని, చేపలవేట తదుపరి చేపలు ఒబ్బిడిచేసి అమ్మే పనులలో మహిళలని పురుషులు సమర్ధించాలి. వారి మేధస్సు, అవగాహన, కోరికలను ప్రభుత్వం, చిన్నతరహా మత్స్యకారులు వినియోగించుకోవాలి.

జలాలు, వనరుల విభజనలో సరిహద్దు తగాదాలు ఉన్నప్పుడు, చిన్నతరహా మత్స్యకారుల టెన్యూర్ రైట్స్‌కు భంగం కలుగకుండా చూడాలి. చిన్నతరహా మత్స్యకారుల జీవన విధానంపై ప్రభావం చూపే, చేపల వనరులను ధ్వంసం చేసే, మితిమీరిన చేపలవేటలకు సంబంధించిన విధానాలు, ఆర్థికచర్యలను ప్రభుత్వాలు నిరోధించాలి.



# 6. సామాజికాభివృద్ధి, ఉపాధి, యోగ్యమైనపని

చిన్నతరహా మత్స్యపరిశ్రమల నిర్వహణ, అభివృద్ధిలకు ఒక సమగ్ర విధానమును అన్ని పక్షాలవారు అంగీరించి అనుసరించాలి. రాష్ట్రాలు ఆరోగ్యం, విద్య, అక్షరాస్యత, డిజిటల్ ఇన్‌క్లూషన్, ఇతర సాంకేతిక నైపుణ్యాల విషయంలో పెట్టుబడులు పెంచాలి.

చిన్నతరహా మత్స్యపరిశ్రమలోని కార్మికులతోపాటూ, అన్ని స్థాయిల మూల్యక్రమాలలోని కార్మికులకు సాంఘిక భద్రతా పథకాలు అమలుజరపాలి. పొదుపు, మదుపు కల్పించుట, ఇన్స్యూరెన్స్ వంటి అభివృద్ధి పథకాలుప్రభుత్వం చేపట్టాలి. ఈ సేవలలో మహిళలకు అవకాశాలను చేకూర్చాలి. చిన్నతరహా మత్స్యపరిశ్రమలలోని మూల్య క్రమాలు వాణిజ్యపరము, ఉద్యోగ కార్యక్రమాలుగాన, దీనిని ప్రతీవారూ గుర్తించాలి.

మత్స్యకారులందరికీ యోగ్యమైన పని కల్పించాలి.

చిన్నతరహా మత్స్యకారులు, మత్స్య కార్మికుల హక్కులపై ప్రగతిశీలక అవగాహన పెంపొందించి, జీవన ప్రమాణాలు మెరుగుపరిచే క్రమంలో తగిన చర్యలు తీసుకోవాలి. ఈ కార్మికులు వారి శ్రమకు తగిన ఆదాయం పొందేలా, మదుపు పొందుట, నిర్వహణలలో ఎటువంటి తేడాలు లేని పటిష్టమైన ఆర్థిక విధానాలను ప్రభుత్వం కల్పించాలి. ప్రత్యామ్నాయ ఆదాయ అవకాశాల విషయమై ప్రభుత్వము, ఇతరులు వీరిని బలపరచాలి. చిన్నతరహా మత్స్యకారులు వారి వేటల సంబంధిత కార్యక్రమాలు జరుపుకొనుటకు, నియమములు ఏర్పరుచుకోవాలి. వలసలు మత్స్యకారులకు ఒక సాధారణ జీవన విధానము. సరిహద్దులలో మత్స్యకారుల చెలనాలకు సంబంధించిన కారణాలు, పర్యావసానాలను ప్రభుత్వం గుర్తించాలి.

వృత్తికి సంబంధించిన ఆరోగ్యం, భద్రత, సరళముకాని పని పరిస్థితులను ప్రభుత్వము సరిదిద్దాలి. నిర్భంద కార్మిక విధాన నిర్మూలన, దాస్య విధానమును అరికట్టుటకు ప్రభుత్వము పనిచేయాలి.

స్కూళ్లకు అవకాశాలు, విద్యా సదుపాయాలు, పిల్లల శ్రేయస్సు, వారి భవిష్యత్తు కొరకు విద్య మున్నగునవి ప్రభుత్వం కల్పించాలి.

సముద్రము, భూసంబంధజలవనరులపై భద్రతలో గల చిక్కులు, వాని లోపాల దిద్దుబాటులోని సమస్యలు అందరూ గుర్తించాలి.

చిన్నతరహా మత్స్యకారుల నీటిపై భద్రత, వృత్తికి సంబంధించిన ఆరోగ్య విషయాలను మత్స్య శాఖ ఇతర సాధారణ నిర్వహణ విధానాలతో చేర్చి కల్పించాలి.

చిన్నతరహా మత్స్యకార్ల మానవహక్కులు రక్షించాలి. యుద్ధ సమయాలలో వారి పరువు కాపాడాలి.

# 7. మూల్యక్రమాలు (వేల్యూచైన్స్), చేపలను చక్కబెట్టడం (పోష్టుహార్వెష్టు), వ్యాపారం

చిన్నతరహా మత్స్యపరిశ్రమలో చేపలు చక్కబెట్టడం కీలకపాత్ర వహిస్తుంది అన్నది అన్ని పక్షాలు గుర్తించాలి. చేపలు చక్కబెట్టు రంగంలో మహిళలు కీలకపాత్ర వహిస్తారన్నది కూడా అందరూ గుర్తించాలి.

సరియైన మౌళిక సదుపాయాల కల్పనకు పెట్టుబడులు, సంస్థాగత నిర్మాణాలు, చేపలు చక్కపెట్టు ఉ పరంగంలో సామర్థ్యాల పెంపుదలలను ప్రభుత్వం వృద్ధిపరచి, కల్పించాలి.

మత్స్యకార్లు, మత్స్యకార్మికుల సంప్రదాయపరమైన సంఘాలు గుర్తింపబడాలి.

చేపలు చక్కబెట్టు సమయాలలో నష్టాలు అరికట్టాలి. మూల్యక్రమాలు పెరిగేలా విధానాలు కనిపెట్టాలి.

చిన్నతరహా మత్స్యఉత్పత్తులకు స్థానిక, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల అందుబాటు మరియు న్యాయబద్ధమైన ఎటువంటి వివక్షతలకు తావులేని వ్యాపార అవకాశాల కల్పనకు ప్రభుత్వాలు ప్రయత్నించాలి.

పౌష్టికతతో ఆరోగ్యంగా వుండటానికి, చాలా ఖరీదు తక్కువైన చేప ఆహారాన్ని తీసుకొనే ప్రజలపై, అంతర్జాతీయ చేపల వాణిజ్యం ప్రభావాన్ని చూపకుండా వుండాలి.

అంతర్జాతీయ వాణిజ్యం ద్వారా సమకూడిన లాభాలు సముచిత రీతిలో పంపిణీ కావాలి. వాణిజ్యం అవసరాలను బట్టి, మితిమీరిన మత్స్యవనరుల వినియోగాన్ని అరికట్టుటకు ఉపయుక్తమైన నిర్వహణాపద్ధతులు చేపట్టాలి.

పర్యావరణ, సాంఘిక, ఇతర అంచనాలు, ప్రభుత్వ విధానాల పద్ధతులలో సమీకృతం కావాలి. అందువల్ల చిన్నతరహా మత్స్యకార్ల పర్యావరణం, సంస్కృతి, ఆహార భద్రత, జీవనోపాదులుపై ఎటువంటి దుష్ప్రభావము ఉండదు. ప్రభుత్వాలు సంబంధిత మార్కెట్లు, వాణిజ్య సమాచారాన్ని చిన్నతరహా మత్స్యపరిశ్రమలోని మూల్యక్రమంలోని భాగస్వామ్యులందరికి సకాలంలో చేరేలా చూడాలి.

# 8. స్త్రీ పురుష సమానత్వం

సన్నకారు మత్స్యపరిశ్రమ అభివృద్ధి విధానలలో స్త్రీ పురుషుల సమానత్వం ప్రధాన అంశంగా సమీకృతం చేయాలి.  అంతర్జాతీయ మానవహక్కుల చట్టం క్రింద నిర్వహించవలసిన బాధ్యతలకు అనుగుణంగా ప్రభుత్వాలు తమ బాధ్యతలును ఏర్పరుచుకోవాలి.

మహిళా వ్యతిరేక, వివక్షతా సమస్యలకు, నిర్థిష్ట ప్రమాణాలు చేపట్టాలి.  స్త్రీ పురుషుల సమానత్వమును తెలియజేసే విధానాలు, చట్టాలను ప్రభుత్వం చేపట్టాలి.  దీనికి అనుగుణం లేని వానిని మార్పు చేయాలి.

మహిళల స్థితిగతులను మెరుగుపరచడానికి, లింగ పరసమానత్వం సాధించడానికి ఏర్పాటు చేసిన చట్టాలు, విధానాలు, చర్యల ప్రభావాన్ని అంచనా వేయడానికి తగు కార్యనిర్వహణా మూల్యాంకన వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి అందరూ తోడ్పడాలి.

మహిళ పనికి తోడ్పడే ముఖ్యమైన సరియైన సాంకేతిక పరిజ్ఞానాన్ని  అభివృద్ధి చేయాలి.



# 9. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులు

పర్యావరణ మార్పులు నెదుర్కోవడానికి తక్షణం, తప్పనిసరి చర్యలు చేపట్టాలి. చిన్న చిన్న దీవులలో నివసించు చిన్నతరహా మత్స్యకారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఒక సమగ్ర, సంపూర్ణ, బహుముఖ విధాన అవసరాలను గుర్తించాలి. ఇందుకు పొందికతో కూడిన, ఉపశమన, సహాయమునకు సంబంధించిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలి.

మానవ ప్రమేయము మూలంగా సంబంధించిన విపత్తులు చిన్నతరహా పరిశ్రమలపై ప్రభావం చూపినప్పుడు, అందుకు కారకులను జవాబుదారులను చేయాలి. చేపలు చక్కబెట్టుకొను క్రమాలలో, వ్యాపార కార్యక్రమాలలో, వాతావరణ మార్పులు, ప్రకృతివైపరీత్యాలు ప్రభావాన్ని పరిగణనలోనికి తీసుకోవాలి. ప్రకృతి వైపరీత్యాలకు తక్షణం స్పందించిన, పునరావస కల్పనా విషయాలలో "గతం కన్నా మెరుగైన నిర్మాణం" (బిల్డింగ్ బ్యాక్ బెటర్) అనే భావన ఉండాలి.



# 10. విధానాల సామరస్యం, సంస్థాగత సమన్వయం, సహకారం

చిన్నతరహా మత్స్యపరిశ్రమలో సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వాల అవసరాన్ని గుర్తించి, కార్యక్రమం దిశగా విధాన సామరస్యాన్ని సాధించాలి.

చిన్నతరహా మత్స్యకార్ల ప్రయోజనాలు, కోస్తాతీరమండలి సమగ్ర నిర్వహణలో వారి పాత్రలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలు, అంతరిక్ష పరిజ్ఞానం ఉపయోగించుకొంటూ, ప్రణాళికలు తయారుచేయాలి. సముద్ర, భూతల జలవనరులు, పర్యావరణ విధానాల స్వస్థతకు హాని కల్గించని సామరస్య విధానాలను ప్రభుత్వాలు అనుసరించాలి.


చిన్నతరహా మత్స్యపరిశ్రమ శాశ్వత మనుగడకు, మత్స్యకార విధానాలు దీర్ఘకాలిక దృష్టితో వ్యవహరించాలి.

చిన్నతరహా మత్స్యపరిశ్రమ విషయంలో ప్రభుత్వ అధికారులు, వ్యవస్థలు నిర్వర్తించాల్సిన సుస్పష్టమైనవిధులు, వారిని సంప్రదించడానికి కచ్చితంగా నిర్వచించబడిన విధివిధానాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చిన్నతరహా మత్స్యపరిశ్రమలోని భాగస్వాముల మధ్య పరస్పర సహాయ సహకారాలు పెంపొందాలి.

చిన్నతరహా మత్స్యపరిశ్రమ నిర్వహణకు దోహదపడు స్థానిక పాలనా సంస్థలను ప్రభుత్వం పెంపొందించాలి.

చిన్నతరహా మత్స్యపరిశ్రమలో స్థిరత్వము పొందుటకు అంతర్జాతీయ, ప్రాంతీయ, ఉపప్రాంతీయ సహకారం అవసరముంటుంది.



# 11. సమాచారం, పరిశోధన, భావ ప్రకటన (కమ్యూనికేషన్)

ప్రభుత్వాలు మత్స్యపరిశ్రమకు సంబంధించిన సమాచార (డేటా) సేకరణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి. చిన్నతరహా మత్స్యపరిశ్రమ సుస్తిర నిర్వహణకు ఈ డేటా ఉపకరించాలి. ఉపయుక్తమైన నిర్ణయాలు తీసుకొనుటకు భావ ప్రకటన, సమాచారం అవసరం. ప్రభుత్వాలు, అవినీతి నిరోధానికి, పారదర్శకత పెంపొందించుటకు, నిర్ణయాధికారులను భాద్యులు చేసేలా గట్టిగా ప్రయత్నించాలి.

చిన్నతరహా మత్స్యకార్లు తగినంత విజ్ఞానము కలిగివుండి, ఇతరులకు అందించగలిగి, తాము గ్రహించగలరు; బాధ్యతాయుత చిన్నతరహా మత్స్యపరిశ్రమ, స్థిరాభివృద్ధికి కావలసిన సమాచారం అందుబాటులో ఉండాలి. చిన్నతరహా మత్స్యకార్ల విజ్ఞానవిషయాలు, సంస్కృతి, ఆచరణలు, సాంకేతికతలను గుర్తించి, ఆధారపత్రములు (డాక్యుమెంట్లు) తయారు చేయాలి.

చిన్నతరహా మత్స్యకారులు ముఖ్యంగా జీవనోపాధికి కేవలం వేటపై ఆధారపడ్డ స్థానికులు, మహిళలకు ప్రభుత్వం సహాయం అందించాలి. సమాచార ప్రసారం, ఇచ్చిపుచ్చుకొనుటకు ప్రస్తుతం వాడుకలో ఉన్న గ్రామస్థాయి జాతీయస్థాయి, పై స్థాయిలలో వున్న వేదికలు, నెట్‌వర్కులు వాడాలి.

రాష్ట్రాలు చిన్నతరహా మత్స్యపరిశ్రమ పరిశోధనలకు, సమాచార సేకరణను ప్రోత్సహించుటకు, డేటా విశ్లేషించి ఇతరులతో కలిసి ప్రణాళిక సమిష్టిగా రూపొందించుటకు కావలసిన మూలధనాన్ని సమకూర్చాలి.

ప్రభుత్వాలు, స్త్రీ పురుషుల సమానత్వం దృష్టిలో పెట్టుకొని మత్స్యపరిశ్రమలో స్త్రీపురుషులకు న్యాయబద్ధమైన ప్రయోజనాలను సమకూర్చే వ్యూహాలను రూపొందించాలి.

చిన్నతరహా మత్స్యకార్ల ప్రాముఖ్యత, చేపల ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై అవగాహన పెంపొందించుట మున్నగునవి గుర్తించాలి. చేపల ఎక్కువ వినియోగానికి తోడ్పడేలా చేపల వినియోగదారుల అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి.

# 12. సామర్థ్యం పెంపుదల

నిర్ణయాలు చేపట్టుటలో పాల్గొనే సామర్థ్యం పెంపొందించాలి.

వ్యాపార అవకాశాలలో లబ్ది పొందుటకు చిన్నతరహా మత్స్యకారులకు ప్రభుత్వం సామర్థ్యం పెంపుదల కల్పించాలి. నిర్వహణ జయప్రదంగా సాగించడానికి విజ్ఞానము, నైపుణ్యము, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.




# 13. అమలుకు సహకారం, పర్యవేక్షణ (మానిటరింగ్)

చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలను ప్రతీవారూ ప్రోత్సహించాలి. ఐక్యరాజ్య సమితి, దానికి సంబంధించిన ప్రత్యేక ప్రతినిధులు, మార్గదర్శకాల అమలుకు ప్రభుత్వము చేయు స్వచ్ఛంధ ప్రయత్నాలను ప్రోత్సహించాలి.

మార్గదర్శక సూత్రాలు సరళంగా తర్జుమాచేసి, వ్యాపింపచేయుటకు అవగాహనలు కల్పించుటకు ప్రభుత్వాలు, ఇతరులు సమిష్టిగా పనిచేయాలి.

మానిటరింగ్ విధానాల ప్రాముఖ్యత గ్రహించాలి. మార్గదర్శకాల అభివృద్ధి, అమలు మరియు మానిటరింగ్ విషయాలలో అసలైన చిన్నతరహా మత్స్యకారుల ప్రతినిధులను చేర్చుకోవాలి.


ప్రపంచ ఆహార సంస్థ (యూ.ఎఫ్.ఏ.) ఒక ప్రపంచ సహాయ కార్యక్రమము (గ్లోబల్ అసిస్టెన్సు ప్రోగ్రాం)ను అభివృద్ధిపరచి, వృద్ధి చేసి సహాయపడాలి.





ఆహారభద్రత మరియు పేదరిక నిర్మూలనల దృష్ట్యా చిన్నతరహా మత్స్య పరిశ్రమల సుస్థిర అభివృద్ధి సాధనకు స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాల పూర్తి

సమాచారం పొందుటకు : హెచ్‌టిపిపి://డబ్లియుడబ్లియుడబ్లియు. ఎఫ్ఏఓ.ఓఆర్‌జి/ఫీషరీ/టాపిక్/18 240/ఇఎన్.



**International Collective in Support of Fishworkers (ICSF)**
27 College Road, Chennai 600 006, India

ISBN 978 93 80802 47 3